విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

విలేకరుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణానికి చెందిన విలేకరుల కుటుంబాలను బుధవారం సంగం డెయిరీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పరామర్శించారు. 10 టీవీ విలేకరి సత్తార్ తల్లి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెను పరామర్శించారు. సిటీ న్యూస్ రిపోర్టర్ జీ పాలను, 6 టీవీ రిపోర్టర్ జంగం శ్రీధర్‌ను వారివారి గృహాలకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏపీ టీఎస్27 టీవీ రిపోర్టర్ షరీఫ్ తల్లిని పలకరించారు. హెచ్ఎంటీవీ రిపోర్టర్ బషీర్ తల్లి ఇటీవల మృతిచెందగా ఆయనను పరామర్శించారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని ఆలపాటి సుబ్బారాయుడు మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు, పాఠశాల కో-ఆప్షన్ సభ్యులు బొద్దులూరి రంగారావు ఆధ్వర్యంలో పొన్నూరు మండల ఎంపీపీ భవనం పద్మలీల, జడ్పీటీసీ కర్లపూడి రమేష్, ఎంపీడీవో భవనం మారుతీ శేషమాంబలు ట్యాబ్‌లు అందజేశారు. విద్యావ్యవస్థలో సాంకేతిక మార్పును తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌దే అన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. హెచ్‌ఎం జ్యోతిర్మయి, ఎంపీపీ భవనం పద్మలీల, జడ్పీటీసీ కర్లపూడి రమేష్, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ కృషి

విశాలాంధ్ర-మేడికొండూరు : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్టీయూ నిరంతరం కృషి చేస్తుందని సంఘ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గేరా మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలను రెండు కళ్ళుగా భావించి, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూనే ఉంటామని తెలిపారు. గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వాసిమళ్ళ ప్రసాదరావు, ఉపాధ్యాయవాణి కన్వీనర్ షేక్ బాజీ, ఎస్టీయూ నాయకులు సీహెచ్ భానుమూర్తి పాల్గొన్నారు. మండల పరిధిలోని పేరేచర్ల, డోకిపర్రు, తురకపాలెం, మేడికొండూరు తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేయించారు.

ఆదర్శ నాయకుడు శేషంరాజు

విశాలాంధ్ర, తెనాలి : పట్టణ పరిసర ప్రాంతాలు, నిజాంపట్నం పరిధిలో కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకుడు తంగెళ్ళ శేషంరాజు పేదలకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించేవారని, ఆయన స్ఫూర్తితో నేటితరం సమాజ సేవలో నిమగ్నులు కావాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు కేశన శంకరరావు అన్నారు. తెనాలి, రామలింగేశ్వరపేట, రాజులకాలనీలో బుధవారం జరిగిన తంగెళ్ళ శేషమరాజు వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. తంగెళ్ళ విగ్రహానికి పుష్పమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఉన్నతి కోసం జీవితాంతం కృషి చేసిన ఆదర్శ నాయకుడు శేషంరాజు అన్నారు. భట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ కె.రామరాజు మాట్లాడుతూ శేషంరాజు నిత్యం కర్షకులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేవారని చెప్పారు. గంగరాజు, తంగెళ్ళ సుందరమ్మ, భట్రాజు సంఘ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, అంజనీదేవి, అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం వెంకటేశుని కల్యాణం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరుని కల్యాణాన్ని పద్మావతి శ్రీనివాస భజన మండలి సభ్యులు కనుల పండువగా జరిపించారు. 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. మాటూరి మురళీ కృష్ణ - స్వరూపరాణి దంపతులచే వేద బ్రాహ్మణులు దీవి నాగశేషుబాబు శాస్త్రయుక్తంగా జరిపించారు. కల్యాణాన్ని తికించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సంకీర్తనలు, కోలాట నృత్యాలు చేశారు. టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు కృష్ణా, గుంటూరు జిల్లాల అధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు, - ఉషారాణి దంపతులు, తూనుగుంట్ల కన్యాకుమారి, మాటూరి లక్ష్మీసుజాత, బూర్లె అరుణకుమారి, మాటూరి గృహలక్ష్మి, భజన మండలి సభ్యులు, దేవస్థాన అభివృద్ధి కమిటి సభ్యులు పర్యవేక్షణ గావించి భక్తులకు ప్రసాదాలను పంపిణి చేశారు.

సంక్రాంతి సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో 'దోస్త్ వన్ సేవ ట్రస్ట్' ఆధ్వర్యంలో జనవరిలో సంక్రాంతి సంబరాలలో భాగంగా జనవరి 10న ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని విశ్రాంత ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ తెలియజేశారు. దోస్త్ సభ్యులు జంపాల సుబ్బారావు స్వగృహంలో బుధవారం సంక్రాంతి సంబరాలు పోస్టర్ ఆవిష్కరించారు. 14న సంక్రాంతి సంబరాలు జరుగుతాయని నిమ్మగడ్డ చెప్పారు. వెనిగళ్ళ కృష్ణ ప్రసాద్, జంపాల కృష్ణారావు, గద్దె వాసు, కొత్త సుబ్రహ్మణ్యం, కుసుమకుమారి, కొండపనేని రవీంద్ర, కిషోర్, వల్లూరి నరసింహారావు, నరేంద్ర, అక్కినేని హరిప్రసాద్, కొత్త గిరిధర్‌రావు, నక్క చిరంజీవి, షేక్ బాషా, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణంలో చిరు వ్యాపారుల ఆధ్వర్యంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య జెండాను ఆవిష్కరించారు.పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ 98 సంవత్సరాలుగా సీపీఐ పేద బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. రానున్న కాలంలో సీపీఐ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పేద ప్రజల పక్షాన మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ప్రజానాట్యమండలి కార్యదర్శి షేక్ చిన్న జాను సైదా, గుండాల హర్ష, రాజు, శ్రీను, మనీ, అల్లా బక్షు, పూల కొట్టు బాబురావు, వెంకట్ రత్నం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల అభ్యున్నతి

విశాలాంధ్ర-గుంటూరు : కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ద్వారానే పేదల అభ్యున్నతి సాధ్యం అవుతుందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. గురునాధం, వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, అంబటి రత్తయ్య, జొన్నల వెంకటరెడ్డి, చినసోమిరెడ్డి, కంతేటి యలమంద, నాగూర్ మీరా, ఉష, బొట్ల బ్రహ్మం, బిజినేపల్లి రాము పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ పాత్ర మరువలేనిది

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ పాత్ర మరువలేనిదని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద పార్టీ కార్యాలయంలో బుధవారం సీపీఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. సీనియం నాయకుడు చల్లపల్లి పానయ్య సీపీఐ జెండా ఆవిష్కరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులపై పోరాటాల స్ఫూర్తితో సీపీఐ అగ్రభాగాన నిలిచిందని గుర్తుచేశారు. దేశ రాజకీయాల్లో యవనకపై విప్లవ కిరీటమై ఎగిసిన అరుణ కేతనం త్యాగాలతో పునీతమై పోరాటాలతో పదునెక్కిన కష్టజీవుల ఆయుధం ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకవర్గంపై నిరంతరం పోరాటాల బావుటగా జనం గుండెల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. దున్నే వాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. బ్యాంకుల జాతీకరణ, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాట్లలో అగ్రగామిగా నిలిచిన ఎర్రజెండా సీపీఐ అని కొనియాడారు.

పట్టణ కార్యదర్శి పరగటి రాజు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల పక్షాన సీపీఐ ఉద్యమాలు చేపడుతుందని అన్నారు. తాళ్లూరు కార్యదర్శి దొడ్డా రాజు, జన్నుపాల కోటేశ్వరరావు, టి.ఆశీర్వాదం, దేవసహాయం, నాగరాజు, సుభాని, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

చెత్త పన్ను రద్దు చేసే వరకు ఆందోళన

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వం విధించిన చెత్త పన్ను రద్దు చేసే వరకు ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వివిధ రాజకీయ పార్టీల నాయకులు హెచ్చరించారు. పట్టణంలో బుధవారం చెత్త పన్ను రద్దు చేయాలని, నీటి కులాయిలకు మీటర్లను ఉపసంహరించుకోవా లని, ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం, టీడీపీ, సీపీఐ(ఎంఎల్), చాంబర్ ఆఫ్ కామర్స్, కాంగ్రెస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుంచి గౌతమ్ బుద్ధ రోడ్, మిద్దె సెంటర్, మెయిన్ బజార్, గాలిగోపురం మీదగా కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ, చెత్త పన్ను రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు మాట్లాడుతూ, నీటి కుళాయిలకు మీటర్లు పెట్టి వ్యాపారం చేస్తున్నది ఒక్క వైసీపీ ప్రభుత్వమే అని విమర్శించారు. కరెంటు చార్జీలు విపరీతంగా పెంచారని అన్నారు. టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రజలపై భారాలను మోపిన ప్రభుత్వాన్ని నిలదీయాలని విమర్శించారు. సీపీఐ(ఎంఎల్) నాయకులు కూరపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ చెత్తపై పన్ను వసూలు చేయకపోతే వలంటీర్లపై చర్యలు తీసుకుంటామని అధికారులు బెదిరిస్తున్నారని విమర్శించారు. సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్య, నందం బ్రహ్మేశ్వరావు, జాలాది జాన్ బాబు, ఏ.ప్రభాకర్, కె.ఈశ్వర్ రావు, తుడిమెళ్ళ వెంకటరామయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, కార్యదర్శి వర్గ సభ్యులు వీవీ జవహర్‌లాల్, ఎం.బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, మున్నంగి చలపతిరావు, కె.నాగేశ్వరరావు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి.రామారావు, టీడీపీ నాయకులు దామర్ల రాజు, గోవాడ దుర్గారావు, గోశాల రాఘవ, తోట పార్థసారథి, ఎండి ఇబ్రహీం, షేక్ హుస్సేన్, షేక్ సుభాని, వాకా మాధవరావు, షేక్ రియాజ్, టి.హరికృష్ణ, అబ్దుల్ మజీద్, సీపీఐ(ఎంఎల్) నాయకులు కె.ఆదినారాయణ, డి.దుర్గాప్రసాద్, దళిత సంఘాల నాయకులు బి.గోవిందరాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఈ.కాటమరాజు, జి.వెంకయ్య, ఎస్.గణేష్ పాల్గొన్నారు.

'నవరత్నాలు' ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-దుర్గి : సీఎం జగన్ అమలు చేస్తున్న నవరత్నాల పథకాలను ప్రజల్లోకి మరింత చేరువచేయాలని వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెలి వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్ అధ్యక్షతన జరుగుతున్న సచివాలయాల కన్వీనర్ల ప్రత్యేక సమావేశంలో బుధవారం ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జగనన్న చేపట్టిన పాదయాత్ర ద్వారా తెలుసుకున్న సమస్యలను అధికారంలోకి వచ్చిన తరువాత నవరత్నాలు రూపొందించి వలంటీర్ల ద్వారా ఆ పథకాల ఫలాలను ప్రజలకు అందించటం జరుగుతోందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డితో పాటు కన్వీనర్లు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించాలన్నారు. అర్హులను గుర్తించి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, పార్టీ మండల కన్వీనర్ ఉన్నం పెద్దబాయి, మండల ఉపాధ్యక్షులు ఊరుబిండి ఏగయ్య, చల్లా వెంకమ్మ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు చాట్ల శాంతరమేష్, మమ్ము శివరామకృష్ణ, జి.వెంకటరెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

శారీరక శ్రమతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-తాడేపల్లి: శారీరక శ్రమతోనే ఆరోగ్యాన్ని కాపాడుకో గలుగుతామనే విషయాన్ని గుర్తించుకోవాలని బ్రిటిష్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి పట్టాభి రామయ్య అన్నారు. కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవార ఏడు గంటలపాటు ఏరోబిక్స్ నిర్వహించి రికార్డు నెలకొల్పారు. కేఎల్‌యూ మహిళా అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బందికి విజయవాడకు చెందిన ఏబీసీ ఫిట్నెస్ సెంటర్ ద్వారా ఏరోబిక్స్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావు మాట్లాడుతూ, బరువు తగ్గాలనుకునే వారు ఇటువంటి శారీరక శ్రమ కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. మహిళా అభివృద్ధి విభాగం కన్వీనర్ డాక్టర్ కె.రూతు రమ్య మాట్లాడుతూ, ఏరోబిక్స్‌తో మానసిక ఒత్తిడి లేని జీవితాన్ని అలవర్చుకోవచ్చని తెలిపారు. వారం రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని శిక్షకులు బోధిష్ కుమార్ తెలిపారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.జగదీష్, సాక్ డైరెక్టర్ పి.సాయి విజయ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి, మహిళా అభివృద్ధి విభాగం కో-కన్వీనర్ కె.సోనీ, సమన్వయకర్తలు పి.సురేష్, జి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

"ఫోకస్ ఎడ్యుమాటింగ్" కంపెనీలో 392 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర,తెనాలి : బెంగళూరుకు చెందిన అమెరికన్ కంపెనీ "ఫోకస్ ఎడ్యుమాటింగ్" సంస్థ నిర్వహించిన క్యాంపస్ సెలక్షలలో 392 మంది తమ విద్యాసంస్థల విద్యార్థులు రూ.2.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని శాసన సభ్యులు, ఏయస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో దేశ, రాష్ట్ర, సమాజ విలువలను తెలుసుకొని భవిష్యత్తులో ఉత్తమోత్తములుగా తయారుకావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను సక్రమ మార్గంలో నడిపించాలన్నారు. పత్రికా పఠనం చేస్తూ దేశ విషయాలను తెలుసుకోవడం అలవర్చుకోవాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎన్ఎంఎంఎస్ గ్రాండ్' పరీక్ష నిర్వహణ అభినందనీయం

విశాలాంధ్ర- నిజాం పట్నం : విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని వెలికి తీసేందుకు ఎన్ఎం ఎంఎస్ మెగా గ్రాండ్ పరీక్షను నిర్వహించడం అభినందనీయమని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంఈఓ కె.హరిబాబు అన్నారు. ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ మెగా గ్రాండ్ పరీక్ష పేపర్లను ఆవిష్కరించారు. జిల్లా స్థాయిలో సుమారు 300 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొదటి బహుమతి కె.మీరారావు, రెండవ బహుమతి డి.నన్నూరిమ్మ, మూడవ బహుమతి ఎం.భవ్య శ్రీ రేఖ, నాలుగోవ బహుమతి జి.వి.ఎస్.ఏ కోకిల నాయుడు, ఐదవ బహుమతి డి.చిరంజీవి, ఆరవ బహుమతి ఎం.రోహిత దక్కించుకున్నారు. నగదుతో పాటు షీల్డ్‌లను అందజేశారు. ఎస్టీయూ బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీను, ప్రధాన కార్యదర్శి జి.అమర్నాథ్, ఎంపీటీసీ నాజర్ ఖాన్, కె.గౌరీ శంకర్, కె.బాబ్జీ, హెచ్ఎం పి.సరళ, నరసింహారావు, బి.వి.ఆర్, రేవు వెంకటేశ్వరరావు, ఎన్.వి సుబ్బారావు, బి.ప్రసాద్, టి.రామకృష్ణ, రవీంద్రనాథ్, గవిని శ్రీనివాసరావు, తోట శివయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులు 95 మందికి బుధవారం ట్యాబ్‌లను పంపిణి చేశారు. ఎంపిపి డి. లలితకుమారి, జడ్పిటిసి సభ్యురాలు తిరువీధులు ఉదయ భాస్కరి మాట్లాడుతూ, ట్యాబ్‌లను సద్వినియోగపరచుకుని విద్యలో రాణించాలన్నారు. అనంతరం సోషల్ స్టడీస్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈవిఎం మిషన్, సోలార్ సిస్టం, ఎటిఎం మిషన్, వాటర్ సైకిల్, రైల్వేస్టేషన్, బ్యాంకింగ్, వర్కింగ్ మోడల్స్, వర్కింగ్ మోడల్స్ అలరించాయి. ప్రధానోపాధ్యాయులు కనపర్తి నిరీక్షణ రావు, గుర్రం మురళీమోహన్, షేక్ సుభాని పర్యవేక్షించారు. పశ్చిమగోదావరి జిల్లా ఫోరం జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడ్ని ప్రాణదాతగా ప్రజలు భావిస్తారు

వైద్య విద్యార్థుల స్వాగత వేడుకల్లో కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు వైద్య కళాశాలలో ప్రతిభతో అడుగుపెట్టిన విద్యార్థులందరికి అభినందనలు అని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఉత్కర్ష-22 పేరుతో గుంటూరు మెడికల్ కళాశాల జింఖానా ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన వైద్య విద్యార్థుల స్వాగత వేడుకలలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వైద్యుడ్ని ప్రాణదాతగా.. ఆపద్బాంధవులుగా ప్రజలు భావిస్తారని, సమాజంలో వారికి అత్యున్నత స్థానం ఇస్తుంటారన్నారు. ప్రపంచంలో ఉన్న ప్రతి మనిషి పుట్టిన దగ్గరి నుంచి చనిపోయే వరకు ఒక్కసారి కూడా డాక్టర్‌ను కలవని వ్యక్తి ఉండరన్నారు. వైద్య వృత్తిలో చేరిన తరువాత మంచి ఉన్నత ప్రమాణాలు పెంపొందించుకోవాలని, చాలా ఓర్పు, క్రమశిక్షణ అవసరమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తుందని, వైద్య రంగంలో ఆసుపత్రుల అభివృద్ధి, డాక్టర్లు, సిబ్బంది నియామకం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. నాడు-నేడు కింద గుంటూరు మెడికల్ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అనంతరం డాక్టర్ మదన్‌మోహన్ అండ్ డాక్టర్ కనకదుర్గ జ్ఞాపకార్థం అందించిన అప్రాన్‌లను వైద్య విద్యార్థులకు కలెక్టర్ , ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి, జింఖానా అధ్యక్షులు డాక్టర్ రామకోటేశ్వరరావు అందజేశారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ చంద్రకళ, జింఖానా చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బాల భాస్కర్, కో-ఆర్డినేటర్ డాక్టర్ పీవీ హనుమంతరావు పాల్గొన్నారు.

ఐఎంఏ గుంటూరుకు మూడు జాతీయ అవార్డులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) గుంటూరుకు 2021-22 సంవత్సరానికి 'ప్రజారోగ్య పరిరక్షణ', 'వైద్యుల సంఘానికి సేవ'లకు గాను జాతీయ స్థాయిలో మూడు అవార్డులను అందుకుంది. ఆంధ్రప్రదేశ్ ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శిగా కోవిడ్ సమయంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ, వైద్యులకు, వైద్య సంఘానికి అందించిన సేవలకు ఐఎంఏ జాతీయ అధ్యక్షుని 'ఉత్తమ రాష్ట్ర కార్యదర్శి అవార్డు'ను డాక్టర్ గార్లపాటి నంధకిషోర్‌కు, కార్డియాలస్ట్‌గా ఉత్తమ సేవలు, కార్డియాలజీ రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించినందుకు రమేష్ హాస్పిటల్స్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ పీఎస్ఎస్ హరితకు 'ఉత్తమ కార్డియాలజిస్ట్ అవార్డు', ఐఎంఏ గుంటూరుశాఖ కార్యదర్శిగా అందించిన సేవలకు డాక్టర్ టి.సేవకుమార్‌కు 'ఉత్తమ గుంటూరుశాఖ కార్యదర్శి'అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డులను ఈ నెల 26, 28 తేదీలలో ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో జరిగిన ఐఎంఏ జాతీయ సదస్సులో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సహజ నందప్రసాద్ సింగ్ చేతుల మీదుగా అందుకున్నారు.

నేడు జాతీయ, అంతర్జాతీయ రాజకీయాల విశ్లేషణ సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో గురువారం జాతీయ, అంతర్జాతీయ రాజకీయాల విశ్లేషణ సభ-2022 జరగనుందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ, విశ్లేషకులు కెఎస్ లక్ష్మణ రావు, ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి ఎస్.హనుమంత రావు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని చెప్పారు. అంతర్జాతీయ రాజకీయాల విశ్లేషకుడు గూడవల్లి నాగేశ్వరరావు సభాధ్యక్షులుగా వ్యవహరించనున్నారని పేర్కొన్నారు.

అంజుమన్ కమిటీకి రూ.2.50 లక్షల విరాళం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని అంజుమన్-ఏ-ఇస్లామియా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. డాక్టర్ చిష్టి అల్తాఫ్ హుస్సేన్ సభ్యత్వం నమోదు చేసుకున్నారు. అనంతరం చిష్టి మాట్లాడుతూ, పొన్నూరు అంజుమన్-ఏ-ఇస్లామీయ వెల్ఫేర్ సొసైటీ ముస్లిం సమాజానికి చేస్తున్న సేవలకు స్వచ్ఛందంగా తన శాశ్వత సభ్యత్వాన్ని నమోదు చేసుకొని నిర్మించబోయే అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్‌కు తనవంతుగా రూ.2.50 లక్షలు విరాళం ఇస్తానని హామీ ఇచ్చారు. వెల్ఫేర్ సొసైటీ సభ్యులు డాక్టర్ ఛిష్టి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విజ్ఞాన్స్ లారా అధ్యాపకురాలికి డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ డిపార్ట్‌మెంట్ విభాగంకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ రామిశెట్టి వి.నాగశైలజకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా అందజేసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్ర కుమార్ బుధవారం తెలిపారు. పీహెచ్‌డీలో 'మీడియేటింగ్ అఫెక్ట్ ఆఫ్ టాలెంట్ డెవలప్‌మెంట్ ఆన్ ఎంప్లాయి అగిలిటీ అండ్ ఇన్నోవేషన్స్' అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేసారు. ఈమెకు ఏఎన్‌యూ హెచ్‌ఆర్‌ఎం అండ్ ఎంబీఏ(హెచ్ఏ) విభాగాధిపతి డాక్టర్ వి.తులసీ దాస్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. నాగశైలజను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

కోటంరాజు అపర్ణ సీతారాంకు...

విశాలాంధ్ర-గుంటూరు : ప్రభుత్వ మహిళా కళాశాల కెమిస్ట్రీ విభాగాధిపతి, జవహర్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ కోటంరాజు అపర్ణ సీతారాంకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 'ఏ స్టడీ ఆఫ్ మాలిక్యులర్ ఇంటరాక్షన్స్ ఆఫ్ ఈస్టర్స్ విత్ ఫ్యూ డెరివేటివ్స్ ఆఫ్ పాపులర్ ఆల్కహాల్స్' అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్‌డీ) ప్రదానం చేసింది. అపర్ణ మాట్లాడుతూ ఏఎన్‌యూ విశ్రాంత ప్రొఫెసర్ శ్యాంసుందర్ మార్గదర్శకంలో డాక్టర్ పి.కిరణ్మయి గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రమా జోత్స్న కుమారి, సహ అధ్యాపకులు అపర్ణకు అభినందనలు తెలియజేశారు.

సచివాలయాల తనిఖీ

విశాలాంధ్ర, తెనాలి : పురపాలక సంఘంలోని వార్డులలో మున్సిపల్ కమిషనర్ జశ్వంతరావు బుధవారం విస్తృతంగా పర్యటించారు. సచివాలయాలను తనిఖీచేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిబ్బందిని ఆదేశించారు. జాబ్ చార్టు, రికార్డులను పరిశీలించారు. ప్రజలకు సరైన సమాధానాలు చెబుతూ వారికి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం కలిగేవిధంగా ప్రవర్తించాలన్నారు. సమస్యలను తక్షణం పరిష్కరించి పంపాలని కోరారు. పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రమాదవశాత్తు వాగులో ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని పొనుగుపాడులో బుధవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, పొనుగుపాడుకు చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు(50) తన పొలంలో పని ముగించుకొని ట్రాక్టర్ నడుపుతూ వస్తుండగా ప్రమాదవ శాత్తు ట్రాక్టర్ తిరగబడి వాగులోకి దూసుకెళ్ళింది. రైతు కూలీ శ్రీనివాసరావు ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న యస్.ఐ. లక్ష్మీనారాయణరెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య శ్రీరంజనీ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు రావి పరామర్శ

విశాలాంధ్ర-పొన్నూరు : కౌన్సిలర్, వైఎస్సార్‌సీపీ ఫ్లోర్‌లీడర్ బోయిన శివ నాగరాజు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై గుంటూరులో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ వైద్యశాలకు వెళ్లి శివ నాగరాజును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్దాం

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనం పెన్షన్లు తీసివేయటమేనని అందుకు నిరసనగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ నాయకుడు మాదాల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో త్వరలో ప్రజా యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ సతీమణి షేక్ షకీలా దస్తగిరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. రెండు రోజులుగా నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ సెక్రటరీ ఎన్.భగవాన్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్లస్టర్ స్థాయి వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ పోటీలు ముగిసాయి. ఎన్.భగవాన్ దాస్ మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ టంగుటూరి ప్రభాకర్ రావు మాట్లాడుతూ , గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు జాతీయ యువజన సర్వీసుల శాఖ, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ కృషి ప్రశంసనీయమని అన్నారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ ఎన్.భగవాన్ దాస్ అందజేశారు. సంస్థ కోఆర్డినేటర్ భూక్యా హ్యాంకు నాయక్, నాగేశ్వరరావు నాయక్, కోటేశ్వర నాయక్, బి.ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో తగ్గిన నేరాలు

వివరాలు వెల్లడించిన ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర -బాపట్ల : గడిచిన ఆరునెలల్లో జిల్లాలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గాయని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్పీ తన సమావేశ మందిరంలో బుధవారం వార్షిక నేరాల వివరాలను వెల్లడించారు. పోలీస్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి నేరాల నియంత్రణ చేయగలిగారన్నారు. నాటుసారా, గంజాయిపై ఉక్కుపాదం మోపి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించామన్నారు. హత్యనేరాలు 57.15 శాతం తగ్గినట్లు చెప్పారు. 2021 ద్వితీయార్థంలో 12 హత్యలు జరగగా 2022 ప్రథమార్థంలో 28 హత్యలు జరిగితే ద్వితీయార్థంలో 12 హత్యలు జరిగాయన్నారు. హత్యప్రయత్నాలు 2021 ద్వితీయార్థంలో 21 కేసులు నమోదు కాగా 2022 ప్రథమార్థంలో 22 కేసులు ద్వితీయార్థంలో 18 కేసులు నమోదైనట్లు చెప్పారు. దీనిని బట్టి 33.33 శాతం నేరాలు తగ్గి యాంటూ చెప్పారు. కిడ్నాప్ కేసులు 43.75 శాతం, అత్యాచార ఘటనలు 54.28, అల్లర్లు 68.66శాతం, తీవ్రఘాత నేరాలు 68.15 శాతం, సాధారణఘాత నేరాలు 18.36 శాతం, చీటింగ్ కేసులు 19.60 శాతం, మహిళలపై నేరాలు18 శాతం, ప్రాపర్టీకేసులు 4.43శాతం, దొంగతనాలు 6.64 శాతం తగ్గాయన్నారు. సీసీకెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడ్డాయన్నారు.పోక్సో కేసుల విషయంలో జిల్లా ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు 51 నమోదు కాగా సమర్ధవంతంగా దర్యాప్తు చేసి 85 కేసులలో విచారణ పూర్తి చేయటం జరిగిందన్నారు.రోడ్డుప్రమాదాలలో మరణించినవారి సంఖ్య 37.65 శాతానిక, గాయపడిన వారి సంఖ్య 28.35 శాతానికి తగ్గించినట్లు వివరించారు. ఈచలానాలో 47 శాతం వృద్ధి ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో 55.6శాతం వృద్ధి ఉండగా జరిమాన విషయంలో 127.50 శాతం వృద్ధి ఉన్నట్లు వివరించారు. ఈ ఏడాది లోక్ అదాలత్‌లో 2,095 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. నాటుసారా నియంత్రణలో భాగంగా 13 మందిపై పీడీయాక్ట్ ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించటం జరిగిందన్నారు. సముద్రతీరంలో పోలీసులు ప్రత్యేక గస్తీ ద్వారా 20 మంది ప్రాణాలు కాపాడినట్టు ఎస్పీ జిందాల్ వివరించారు. అడిషనల్ ఎస్పీ మహేష్,డీఎస్పీలు, శ్రీనివాసరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజా సాంస్కృతికోద్యమ సారథి ప్రజానాట్యమండలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కళ కళకోసం కాదు, ప్రజలకోసం అని నినదించి ప్రజా సాంస్కృతికోద్యమ సారథిగా ప్రజానాట్యమండలి నిలిచిందని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతీ వరప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఐ 98వ ఆవిర్భావదినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్ మాట్లాడుతూ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బావుట ఎగురవేసింది ప్రజానాట్యమండలేనని తెలిపారు. ఎందరో మహారచయితల రచనల సందేశాన్ని కళారూపాలుగా మలచి పల్లెల్లో, పట్టణాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించిందని చెప్పారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై ముందుగా పోరాడేది కమ్యూనిస్టు పార్టీనని, ప్రజలను చైతన్యవంతులను చేయడం, కార్మికుల హక్కులను కాపాడటంలో ఆనాటి నుంచి నేటి వరకు పనిచేస్తుందన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని రగిలించటం, వారిని పోరాటాలకు సంసిద్ధం చేయటంలో ప్రజా నాట్యమండలి కీలక పాత్ర పోషించిందని వివరించారు.

విజేతల వివరాలు... ప్రథమ బహుమతి: కె.యామిని (మోడరన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పండరీపురం), ద్వితీయ బహుమతి: ఎం.శ్రావణి (బ్రిలియంట్ స్కూల్ చిలకలూరిపేట), తృతీయ బహుమతి: ఎస్.కె షబీనా (బీఆర్‌బజీ స్కూల్ పండరీపురం), కన్సోలేషన్ బహుమతులు: ఎస్.వర్షశ్రీ (బీఆర్‌బజీ స్కూల్ పండరీపురం), అవంతిక సాయి లక్ష్మి (బీఆర్‌బజీ స్కూల్ పండరీపురం), పి.సంతోషిని (ఎస్‌పీటీఆర్‌కేఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ పురుషోత్తమ పట్నం), కె.జాహ్నవి అండ్ సుమిత్ర టీం(బీఆర్‌బజీ స్కూల్ పండరీపురం). డాన్స్ పోటీలలో ప్రథమ బహుమతి: శ్రావణి అండ్ సురేఖ (బ్రిలియంట్ చిలకలూరిపేట), ద్వితీయ: షేక్ జాఫ్రిన్(ఎస్‌పీటీఆర్‌కేఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ పురుషోత్తమ పట్నం), తృతీయ బహుమతి: వైష్ణవి(మోడ్రన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పండరీపురం). కన్సోలేషన్ బహుమతులు: ఎం.నందిని, వి.నాగ దుర్గ(ఎస్‌పీటీఆర్‌కేఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్, పురుషోత్తమ పట్నం), టి.సుప్రజ (ఎస్‌పీటీకేఆర్ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ పురుషోత్తమ పట్నం), సీహెచ్ వంశీ ప్రియ(బీఆర్‌బజీ స్కూల్ పండరీపురం), మోహనకృష్ణ(మోడ్రన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పండరీపురం).

న్యాయనిర్ణేతలుగా ఏవి శివయ్య, బైరాపట్నం రామకృష్ణ, బెల్లంకొండ భారతి, డాన్స్ మాస్టర్ రవికుమార్‌లు వ్యవహరించారు. సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ఏరియా ఇన్‌చార్జ్ కార్యదర్శి నాగభైరమసుబ్బాయమ్మ, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు మద్దుకూరి రవీంద్రబాబు, పేలూరి రామారావు, నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, గాత్రం స్టాలిన్, నాగయ్య, బొంత నాగేశ్వరరావు, తంగిరాల జీవరత్నం, సురభి రాజు, బొంత శేషయ్య, చౌటపల్లి నాగేశ్వరరావు, ఎంపరాల సత్యనారాయణ, భగత్ సింగ్, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి లలిత కుమారి, తోట నరసింహారావు, జీవరత్నం, ఎం.సాయి నాయక్, జాన్ వెస్లీ, రత్నాకర్, అనిల్, అద్దంకి బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకే ట్యాబ్‌లు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండల పరిధిలోని 8వ తరగతి చదివే విద్యార్థులు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. స్థానిక జెడ్పీ హైస్కూల్లో జరిగిన పంపిణీలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉన్నత హైస్కూల్ హెచ్ఎం అజరయ్య అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, విద్యా ప్రమాణాల పెంపునకే ట్యాబ్‌లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా అమ్మఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, విద్యవసతి వంటి పథకాలతో వైసీపీ ప్రభుత్వం చేయూతను అందిస్తుందని వివరించారు. ఈ ఏడాది నుంచి ట్యాబ్‌ల ద్వారా ఈ టీచింగ్, ఈ లెర్నింగ్ ప్రారంభించిందన్నారు. స్మార్ట్ లెర్నింగ్ వలన భాషపై, సబ్జెక్టులపై మంచి పట్టు వస్తుందన్నారు. ఉపాధ్యాయులకు బోధన సులభతరం అవుతుందన్నారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. తొమ్మిది పాఠశాలల్లో 607 ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

జెడ్పీటీసీ ముక్తావాసు, ఎంపీపీ పి.ఝాన్సీసాగర్, ఎంపీటీసీ కీర్తి అరుణ్‌కుమార్, ఎంఈవో ఎ.శ్రీనివాసరావు, కె.విజయ్‌కుమార్, గంటా శంకర్, రాచమంటి చింతారావు, మాదం శ్రీనివాసరావు, కర్నాట సుబ్బారావు, బొంతా ప్రభుదాసు, ఎంవీ సుబ్బారావు, ఆలోకం వెంకటలక్ష్మీనారాయణ, గౌరు హనుమంతరావు, మద్దూరి విజయబాలచంద్రారెడ్డి, షేక్ గౌస్‌సందాని, వి.శ్రీనుబాబు, పోలవతి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలకు ప్రతిరూపం 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర-శావల్యాపురం : నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యం చేస్తున్న విశాలాంధ్ర తెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో విశాలాంధ్ర -2023 క్యాలెండర్‌ను ఎంపీపీ , ఎంపీడీఓ శీతారామయ్య సంయుక్తంగా బుధవారం ఆవిష్కరించారు. ఎంపీపీ మాట్లాడుతూ వార్తలను నిజాయితీగా, నిర్భయంగా సేకరిస్తూ , కార్మిక, కర్షక, బాధితులకు అండగా ఉంటూ సామాన్య ప్రజల గుండె చప్పుడుగా విశాలాంధ్ర దినపత్రిక నిలించిందని అన్నారు. శీతారామయ్య మాట్లాడుతూ , ప్రజల పక్షాన విశాలాంధ్ర దినపత్రిక చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళుతూ సమస్యల పరిష్కారానికి తన వంతు పాత్ర పోషిస్తున్న విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉప ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు, సర్పంచ్లు బోడాల వీరాంజనేయులు, మొనపాటి శ్రీనివాసరావు, పోపూరి చిన్నా, వైసీపీ నాయకులు చుండూరి హెమంత్, తుమాటి రవి పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-మంగళగిరి : నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరులో రేషన్ దుకాణాలను జిల్లా పౌరసరఫరాల అధికారులు పద్మశ్రీ, పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ పేరాల దుర్గారావు బుధవారం తనిఖీ నిర్వహించారు. బియ్యం, కందిపప్పు, పంచదార నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. కార్డుదారులు రేషన్ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు కోరారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: జిల్లాలో నాడు-నేడు పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలో బుధవారం ఆయా శాఖల జిల్లా, రెవెన్యూ, మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమన్వయంతో పనులను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించిన టాబ్‌ల్లో బైజూస్ యాప్ డౌన్‌లోడ్‌ను వేగవంతం చేయాలన్నారు. త్వరితగతిన టాబ్‌ల ను వంద శాతం పంపిణీ చేయాలని ఆదేశించారు. టీచర్లు తమ వద్ద ఉన్న టాబ్‌లను నరసరావుపేట ఎంఆర్‌సీలో అందజేయాలని ఆదేశించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-అమరావతి : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల మనసులు గెలుచుకోవాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ధరణికోట జేబీ గార్డెన్స్‌లో వలంటీర్లు, నూతనంగా ఏర్పడిన సచివాలయ కన్వీనర్లతో బుధవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట ఇచ్చానని.. ఆ దిశగా పనిచేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు పైలా సోమినాయుడు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. నిమ్మా విజయసాగర్‌బాబు, మంగిశెట్టి శ్రీనివాసరావు, నరసింహారావు, సాంబిరెడ్డి సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువచేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ పథకాలను, పార్టీ కార్యక్రమాలను వలంటీర్లు, కన్వీనర్లు ప్రజలకు చేరవేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 33,34,35,36,37,38,39,42 డివిజన్లకు నియమితులైన కన్వీనర్ల సమావేశం స్థానిక పట్టాభిపురం షాదీఖానాలో బుధవారం జరిగింది. సాయంత్రం 43,44,45,49,52 డివిజన్ల కన్వీనర్ల సమావేశం మదర్‌థెరిసా కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఎమ్మెల్యే మద్దాళి గిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అప్పిరెడ్డి మాట్లాడుతూ , గతంలో ఉన్న బూత్ కమిటీల స్థానాన్ని ఈ కన్వీనర్ల వ్యవస్థ భర్తీ చేస్తుందన్నారు. నగర మేయర్ మనోహర్‌నాయుడు మాట్లాడుతూ, కన్వీనర్లు అటు ప్రభుత్వానికి ఇటు పార్టీకి మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలని కోరారు. మద్దాళి మాట్లాడుతూ 2014లో చంద్రబాబు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ 650 మోసపూరిత హామీలతో కూడిన మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిందని, వాటిలో పది శాతం కూడా నెరవేర్చకుండా ప్రజలను దారుణంగా వంచించిందని విమర్శించారు. కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు, డివిజన్ అధ్యక్షులు, సచివాలయాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

2023 క్యాలెండర్ ఆవిష్కరణ



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ కీర్తి చేకూరి ఏపీ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా మహిళా విభాగం 2023 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా, ఎల్.పద్మావతి, విజయకుమారి, సుజాత, జీవీ రమణ, నీలిమా లీలాబాయి,మల్లేశ్వరి, కెవీ రమణ, సామ్రాజ్యం పాల్గొన్నారు.

వ్యవసాయ, ఉత్పత్తి రంగాలకు రుణాలివ్వాలి

బ్యాంకర్లతో కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర - బాపట్ల : వ్యవసాయ, ఉత్పత్తి రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పించి విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ కె. విజయకృష్ణన్ అన్నారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణాలు ఇవ్వాలన్నారు. ఉత్పత్తి రంగాలు పెరిగితే జిల్లా మరింత అభివృద్ధిలో పయనిస్తుందన్నారు వ్యవసాయ రంగానికి రూ. 8,304.94 కోట్లు ఇవ్వాలనే లక్ష్యాలను చేరుకోవాలన్నారు. గడిచిన ఆరు నెలలకు కేవలం రూ.3,189.69 కోట్లు రుణాలే ఇవ్వడంపై ఆరాతీశారు. కేవలం 35 వేల మందికే సి.సి.ఆర్.సి. కార్డులు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అర్హులైన రైతులకు కార్డులు జారీ చేసి పంట రుణాలు ఇవ్వాలన్నారు.

ప్రాధాన్యత రంగాలకు రూ.16,391.39 కోట్ల రుణాలు ఇవ్వాలనే లక్ష్యం తప్పనిసరిగా చేరుకోవాలన్నారు. ఇప్పటివరకు రూ. 9,301.33 కోట్లు రుణాలు ఇవ్వడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ, ఉత్పత్తి, ప్రాధాన్యత, పరిశ్రమలు తదితర రంగాల అభివృద్ధి కి 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు రూ.14,416.82 కోట్ల రుణాలను పంపిణీ చేశామన్నారు. పొదుపు మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా రుణాలు ఇవ్వాలన్నారు. బాపట్ల జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పేలా ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. పశు, మత్స్యసంపద వృద్ధికోసం యూనిట్లకు రుణాలు ఇవ్వాలన్నారు. జగనన్న తోడు పెండింగ్‌లో ఉన్న లబ్దిదారులకు వేగంగా రుణాలు ఇవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు చెప్పారు. ఎల్.డి.ఎమ్. కృష్ణానాయక్, ఆర్.బి.ఐ. ఏ.జి.ఎమ్. శరత్ చంద్, యూ.బి.ఐ. రీజనల్ హెడ్ కె. అరుణ సవిత, యూ.బి.ఐ. డిప్యూటి రీజనల్ హెడ్ జయజీవన్, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం, కొల్లూరులో మహిళా మార్ట్‌లు

జిల్లాలో సంక్రాంతి నాటికి నిజాంపట్నం, కొల్లూరు మండలాల్లో జగనన్న మహిళా మార్ట్‌లను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జాతీయ ఉపాధి హామీ డ్వామా ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో జగనన్న మహిళా మార్ట్‌ల ద్వారా స్వయ సంఘాల మహిళలకు జీవనోపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. జిల్లాలో వై.ఎస్.ఆర్ చేయూత పథకం ద్వారా ఇప్పటికి రెండు విడుతల్లో సుమారు రూ.500 కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్ , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్టు కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 12వ డివిజన్ చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థినులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను ఎమ్మెల్యే ముస్తఫా, మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడులతో కలిసి బుధవారం కలెక్టర్ అందజేశారు. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రూ.49కోట్ల వ్యయంతో 15,345 ట్యాబ్‌లను అందజేస్తున్నట్టు తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం 'అమ్మఒడి', 'నాడు-నేడు', 'జగనన్న గోరుముద్ద' పాఠశాల విద్యార్థులకు దుస్తులు, బూట్లు వంటి పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని, విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్ళేందుకు ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవటానికి ట్యాబ్‌లు అందజేస్తున్నారని పేర్కొన్నారు. కమిషనర్ కీర్తి చేకూరి, జిల్లా విద్యాశాఖ అధికారి శైలజా, నియోజకవర్గ విద్యాశాఖాధికారి ఖుద్దూస్, డిప్యూటీ మేయర్ షేక్.సజీల, కార్పొరేటర్ ఖాజా మొహిద్దీన్ చిష్టి, జిల్లా ఉర్దు డీఐ ఖాసీం, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, తూర్పు మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవానీ, కార్పొరేటర్లు దూపాటి వంశీబాబు, పాపతోటి అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహేష్ రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి పోటీ చేస్తారు: కాసు

విశాలాంధ్ర-నరసరావుపేట : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గురజాల నియోజకవర్గం నుంచి కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట నియోజకవర్గం నుంచి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తిరిగి పోటీ చేస్తారని మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి అన్నారు. తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధిష్టానం నిర్ణయం మేరకు తన తనయుడు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గురజాల నుంచి తిరిగి పోటీ చేస్తారని ఆయనకు నరసరావుపేటకు వచ్చే ఉద్దేశం లేదనే విషయాన్ని నర్మగర్భంగా చెప్పారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు నరసరావుపేట లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి సంబంధించిన ఫ్లెక్సీలు తప్ప, మరే ఇతర నాయకుల ఫ్లెక్సీలను ముద్రించవద్దని ప్రింటర్లకు ఫోను చేసి బెదిరించారని, ఆ విషయాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

జగన్‌ను ఆశీర్వదించండి



విశాలాంధ్ర-రెంటచింతల : సమస్యల పరిస్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని, సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నను ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మకోట పంచాయతీ పరిధిలోని కొత్త గంగరాజుపల్లిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, 2024లో తిరిగి జగన్ ముఖ్యమంత్రి అయితేనే పథకాలు ఇంకా మెరుగ్గా అమలౌతాయని పేర్కొన్నారు.సర్పంచ్ మీరావత్ నల్ల బాలునాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నవులూరి భాస్కరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మండలపు హనిమిరెడ్డి, ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం, తహసీల్దార్ కె.పుల్లారావు, మండల యూత్ అధ్యక్షుడు గొట్టం చిన్న బ్రహ్మారెడ్డి, పార్టీ నేతలు మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, పోట్ల ముత్తయ్య, నల్లబోతుల మల్లయ్య, పోట్ల శ్రీనివాసరావు, కారంపూడి నన్నె, మహ్మద్ షరీప్, షేక్ సైదావలి, షేక్ జానీభాష, కర్రా సత్యానందం, లాజర్, మేకల మల్లయ్య, మేకల గోపి, సత్యాలు, ఉపేంద్ర, ముక్కా శ్రీను, కె.లింగయ్య, ఎస్.చంద్రయ్య, కె.శేషయ్య, పీఆర్ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఏపి ట్రాన్స్ ఏఈ మస్తాన్‌వలి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కె.నరేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, రాజగోపాలరావు నగర్ కాపురస్తులు **దారపనేని పేరయ్య** గారి కుమారుడు **దారపనేని చెన్నయ్య (సెల్ : 7396918999)** అను నేను నా పేరిట గుంటూరు డి, పెదకాకాని సబ్‌డి, అగతవరప్పాడు డి.నెం.92/సి2 నందు 57 చదరపు గజముల ఆస్తి యొక్క విక్రయ **దస్తావేజు నెం. 1985/2019** (పెదకాకాని ఎస్ఆర్ఓ) ఒరిజినల్‌ను **ది.14-12-2022న** బసవతారకరామా నగర్ నుండి రాజగోపాలరావునగర్‌కు ఇల్లు మారుతుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటీ, సంగడిగుంట 1వ లైను, డోరు నెం.19-7-606 నివాసి **మహమ్మద్ జాఫర్ (సెల్ : 7842178488)** అను నేను తెలియజేయునది: నా తండ్రి **మహమ్మద్ యూసుఫ్ సాహెబ్** గారి పేరిట గుంటూరు సిటీ, సంగడిగుంటలోని చ.గ.137.1/2లు ఆస్తి కలదు. నా తండ్రిగారు **ది.28-10- 2017** న మరణించినారు. సదరాస్తికి చెందిన విక్రయ **దస్తావేజు నెం.5338/1971 మరియు లింకు దస్తావేజు నెం.608/1941లను ది.19-12-2022న** నా ఇంటి వద్ద నుండి నగరపాలక సంస్థ, గుంటూరు కార్యాలయమునకు బైకుపై వెళ్లుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాచర్ల గారి కోర్టులో

O.S 52/2021

బిట్వీన్,

మోరా వెంకటరావమ్మ - వాది

మరియు

గంగవరపు సుబ్బారెడ్డి - ప్రతివాది

ప్రతివాది అడ్రస్ : గంగవరపు సుబ్బారెడ్డి తండ్రి వెంకటేశ్వర రెడ్డి, 38 సంవత్సరాలు, వ్యాపారం, డోర్ నెం : 15-1-695/B, 15వ బ్లాకు, మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ దగ్గర, నెహ్రూ నగర్, R/o. మాచర్ల పట్టణం, గుంటూరు జిల్లా.

పై దావా మరియు **I.A.109/2021** లోని ప్రతివాది **ది.25/1/2023న ఉదయం 10:30 గంటలకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగాను లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై తన ఆక్షేపణలను తెలియజేయని ఎడల శ్రీ కోర్టు వారు పై దావాను మరియు **I.A.109/2021** సందు ప్రతివాది పరోక్షముగా తీర్మానించెదరు.

వాయిదా తేది. 25/1/2023.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఆవుల ఉదయ కుమార్ రెడ్డి

వాది తరపు న్యాయవాది

మాచర్ల- 522426

గుంటూరు జిల్లా.

సెల్ నెం : 9959194708.

Notice

IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST. JUDGE:: GUNTUR

M.V.O.P.No: 1475/2017

Between:

Peram Prasad & Others - Petitioners

And

Daggu Bala Krishna & Others. - Respondents

To,

R-1:Daggu BalaKrishna, S/o. Nageswara Rao, R/o.Door No:1-41/2, 2nd line Venkata Ramana Colony, Guntur **(Driver of Milk Van Bearing No: AP 07 TC 3350).**

R-2: B.Venkateswarlu, S/o. Venkata Subbaiah, R/o. Door No:1-35 - 118/A, 2nd Cross Road, Near Rice Mill, Maruthi Nagar, Gujjanagundla, Guntur. R/o.Door No:1-41/2, 2nd line Venkata Ramana Colony, Guntur (**Driver of Milk Van Bearing No: AP 07 TC 3350).**

పై నెంబరు **O.P** లోని పిటీషనర్లు పేరం గంగమ్మ యాక్సిడెంట్ లో మరణించినందున నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు **O.P.**లో రెస్పాండెంట్లు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెయజేయమని **ది:04-01-2023 కి** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం.10-30 ని.లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:04-01-2023

కె.వి.నాగేశ్వరరావు, పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు.

CHANGE OF NAME

I, **SRIKANTHA SREELAKSHMI,** W/o. AJAY KUMAR,R/o. D.No:7-16, Chinna Panja Street, Mangalagiri, Near Old Bus Stand, Guntur District.,A.P. Have changed my name to **SRIKANTHA SRILAKSHMI.** Here after my name is known as **SRIKANTHA SRILAKSHMI.**

Canara Bank A Government of India Undertaking | Syndicate

ARM బ్రాంచ్: గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026. ఫోన్: 040-27725259, 27725260/83/85, ఇ-మెయిల్: cb2752@canarabank.com

అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్స్ 8(6)లోని నిబంధనలను చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టగా వాటిని అధీకృత అధికారి ద్వారా కెనరా బ్యాంక్ బ్రాంచ్‌ల యొక్క నిర్మాణాత్మకముగా/భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనది అవి కెనరా బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిలు + దానిపై లెక్కించని వడ్డీ మరియు బ్యాంకి చార్జీలు రాబట్టుకొనేందుకు "ఎక్కడ ఎలా వుందో" "ఏదైతే ఎలా వుందో" "అక్కడ ఏదైతే వుందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

ఇ-వేలం తేది & సమయం: 31.01.2023, సమయం: ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసే వరకు ప్రతీ 10 నిమిషాలకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)
బయానా డిపాజిట్‌కు ఆఖరుతేది : 27.01.2023న సా॥ 5.00గం॥లకు

క్ర. సం.1): రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు మరియు చిరునామా: మెస్సర్స్ జ్యోతి టొబాకో కంపెనీ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ శ్రీ ధూళిపాళ శ్రీనివాస రావు, సర్వే నెం. 95, ఐటిసి బొమ్మిదాల గోడౌన్ వెనుకవైపు, ఎన్‌హెచ్ 5 దగ్గర, చౌడవరం గ్రామం&ఏఎంపి గ్రామ పంచాయితీ, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా-522019 & డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, శ్రీ ధూళిపాళ శ్రీనివాస రావు (ప్రొప్రైటర్), తండ్రి లేట్ డి. వెంకటేశ్వర్లు, డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. 1. శ్రీమతి ధూళిపాళ మహాలక్ష్మి (లేట్ శ్రీ ధూళిపాళ వెంకటేశ్వర్లు (హామీదారు) యొక్క భార్య మరియు న్యాయ వారసురాలు) డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్ 2. శ్రీ ధూళిపాళ శ్రీనివాస రావు (లేట్ శ్రీ ధూళిపాళ వెంకటేశ్వర్లు (హామీదారు) యొక్క కుమారుడు మరియు న్యాయ వారసుడు) డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. 3. శ్రీ ధూళిపాళ శంకర్, (లేట్ శ్రీ ధూళిపాళ వెంకటేశ్వర్లు (హామీదారు) యొక్క కుమారుడు మరియు న్యాయ వారసుడు) డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. శ్రీమతి ధూళిపాళ మహాలక్ష్మి (హామీదారు) భర్త లేట్ డి. వెంకటేశ్వర్లు, డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, కొరిటిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. (బాలా నగర్ బ్రాంచ్) అనంతరం కెనరా బ్యాంక్ ఏఆర్ఎం బ్రాంచ్‌కు బదిలీ చేయబడింది.

(30.11.2022) నాటికి మొత్తం ఒప్పంద బకాయిలు: రూ. 10,17,20,830.36 (రూపాయలు పది కోట్ల పదిహేడు లక్షల ఇరవై వేల ఎనిమిది వందల ముప్పై మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) + 01.12.2022 నుండి వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. డిమాండ్ నోటీస్ జారీ చేసిన తర్వాత చెల్లించిన మొత్తాలు తగు విధంగా లెక్కలోకి తీసుకోబడినవి.

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

ప్రత్తిపాడు రిజిస్ట్రార్ అధికార పరిధిలో డాక్యుమెంట్ నెం. 59/2011 తేది: 05.01.2011 ప్రకారం లేట్ శ్రీ ధూళిపాళ వెంకటేశ్వర్లు పేరున ఉండి గుంటూరు జిల్లా-522019, ప్రత్తిపాడు మండలం, చౌడవరం గ్రామం & గ్రామ పంచాయితీ, ఎన్‌హెచ్-5 సమీపాన, 4700 చ.గ.ల విస్తీర్ణం, ఐటిసి బొమ్మిదాల గోడౌన్ వెనుకవైపున ఏసి షీట్ షెడ్ & ఏఎంపీ, దానిపై ఇతర సివిల్ పనులతో సర్వే నెం. 95 లోని భూమి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: పొలిమేర డొంక, దక్షిణం: బి. రాజా శ్రీనివాస్ ఆస్తి, తూర్పు: రామినేని రామకృష్ణ ఆస్తి, పడమర: సర్కార్ డొంక.

పైన తెలిపిన విధంగా రిజర్వు ధర ప్రకారం వేలం ప్రారంభం అవుతుంది. బిడ్డర్లు రూ. 1,00,000/-గుణకాలలో తమ ఆఫర్‌లను పెంచుకోవచ్చును. "ఆన్‌లైన్ వేలం" ముగిసిన మీదట (రిజర్వు ధర కంటే ఎక్కువగా) అత్యధిక బిడ్డును దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌చే నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున అమ్మకం నిర్ధారించబడుతుంది.

రిజర్వు ధర: రూ. 1,19, 60,000/- | బయానా (ఇఎండి) : రూ. 11,96,000/-

క్ర. సం.2): రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు మరియు చిరునామా: మెస్సర్స్ జయంత్ కాటన్ మిల్స్, డి.నెం. 116/ఎఫ్, కల్లామ్ ఇంజనీరింగ్ కాలేజి వెనుకవైపు, ఎన్‌హెచ్ 5 సమీపాన, చౌడవరం గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా-522019 & డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. లేట్ శ్రీ ధూళిపాళ వెంకటేశ్వర్లు (భాగస్వామి) తండ్రి వీరయ్య, డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. (ప్రతినిధులుగా న్యాయ వారసులు: 1) శ్రీమతి ధూళిపాళ మహాలక్ష్మి భర్త లేట్ శ్రీ డి వెంకటేశ్వర్లు, డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ ధూళిపాళ శ్రీనివాస రావు తండ్రి లేట్ శ్రీ డి. వెంకటేశ్వర్లు, డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. 3) శ్రీ ధూళిపాళ శంకర్, తండ్రి లేట్ శ్రీ డి. వెంకటేశ్వర్లు, డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్ & శ్రీ ధూళిపాళ శంకర్, తండ్రి లేట్ డి. వెంకటేశ్వర్లు, నివాసం: మదీనా గూడ, హైదరాబాద్-500050, శ్రీమతి ధూళిపాళ మహాలక్ష్మి (భాగస్వామి) భర్త డి. వెంకటేశ్వర్లు, డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. శ్రీ ధూళిపాళ శ్రీనివాసరావు (హామీదారు) తండ్రి డి. వెంకటేశ్వర్లు, డి. నెం. 4-5-29/60/1, 3/6, 3వ లైన్, 7వ క్రాస్ రోడ్, విద్యా నగర్, సిద్ధార్థ స్ట్రీట్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. (బాలా నగర్ బ్రాంచ్) అనంతరం కెనరా బ్యాంక్ ఏఆర్ఎం బ్రాంచ్‌కు బదిలీ చేయబడింది.

(30.11.2022) నాటికి మొత్తం ఒప్పంద బకాయిలు: రూ. 11,08,06,405.03 (రూపాయలు పదకొండు కోట్ల ఎనిమిది లక్షల ఆరు వేల నాలుగు వందల ఐదు మరియు పైసలు మూడు మాత్రమే) + 01.12.2022 నుండి వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. డిమాండ్ నోటీస్ జారీ చేసిన తర్వాత చెల్లించిన మొత్తాలు తగు విధంగా లెక్కలోకి తీసుకోబడినవి.

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

లాట్ నెం. 1-ఎ) ప్రత్తిపాడు రిజిస్ట్రార్ అధికార పరిధిలో సేల్ డీడ్ నెం. 4425/2010 ప్రకారం రిజిస్టర్ అయి వుండి లేట్ శ్రీ ధూళిపాళ వెంకటేశ్వర్లుకు చెందివుండి గుంటూరు జిల్లా-522019, ప్రత్తిపాడు మండలం, చౌడవరం గ్రామం, ఎన్‌హెచ్-5 సమీపాన, కల్లామ్ ఇంజనీరింగ్ కాలేజికి వెనుక వైపు డి. నెం. 116/ఎఫ్ వద్ద 560 చ.గ.ల విస్తీర్ణం, ప్లాట్ నెం. 18, 19 మరియు 20 కలిగిన ఏసి షీట్ షెడ్‌తో గల స్థలం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 21 ధూళిపాళ వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి, దక్షిణం: షేక్ నది ఆస్తి, తూర్పు: ధూళిపాళ వెంకటేశ్వర్లు ఆస్తి, పడమర: 30' వెడల్పు రోడ్డు.

బి) ప్రత్తిపాడు రిజిస్ట్రార్ అధికార పరిధిలో సేల్ డీడ్ నెం. 2471/2008 ప్రకారం రిజిస్టర్ అయి వుండి లేట్ శ్రీ ధూళిపాళ వెంకటేశ్వర్లుకు చెందివుండి గుంటూరు జిల్లా-522019, ప్రత్తిపాడు మండలం, చౌడవరం గ్రామం, ఎన్‌హెచ్-5 సమీపాన, కల్లామ్ ఇంజనీరింగ్ కాలేజికి వెనుక వైపు డి. నెం. 116/ఎఫ్ వద్ద 2658 చ.గ.ల విస్తీర్ణం గల ఏసి షీట్ షెడ్‌తో గల స్థలం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: నాయుడు వెంగయ్య తదితరుల ఆస్తి, దక్షిణం: షేక్ అన్వర్ భాషా ఆస్తి, తూర్పు: కల్లామ్ హరినాథ రెడ్డి ఆస్తి, పడమర: అంబటిపూడి హనుమంతరావు ఆస్తి.

సి) ప్రత్తిపాడు రిజిస్ట్రార్ అధికార పరిధిలో సేల్ డీడ్ నెం. 485/2009 ప్రకారం రిజిస్టర్ అయి వుండి లేట్ శ్రీ ధూళిపాళ వెంకటేశ్వర్లుకు చెందివుండి గుంటూరు జిల్లా-522019, ప్రత్తిపాడు మండలం, చౌడవరం గ్రామం, ఎన్‌హెచ్-5 సమీపాన, కల్లామ్ ఇంజనీరింగ్ కాలేజికి వెనుక వైపు డి. నెం. 116/ఎఫ్ వద్ద గల 208 చ.గ.ల విస్తీర్ణం ప్లాట్ నెం. 21 గల ఏసి షీట్ షెడ్‌తో గల స్థలం యావత్తు. సరిహద్దులు: తూర్పు: ధూళిపాళ వెంకటేశ్వర్లు ఆస్తి, దక్షిణం: దక్షిణం వైపు స్థలంపైన గల ప్లాట్ నెం. 20, పడమర: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: గుడిపూడి పిచ్చయ్య ఆస్తి.

రిజర్వు ధర: రూ. 98,73,000/- | బయానా (ఇఎండి) : రూ. 9,87,300/-

లాట్ నెం. 2: ఫిరంగిపురం రిజిస్ట్రార్ అధికార పరిధిలో సేల్ డీడ్ నెం. 3828/2011 ప్రకారం రిజిస్టర్ అయి వుండి శ్రీ ధూళిపాళ శ్రీనివాస రావు పేరున ఉండి, గుంటూరు జిల్లా-522529, ఫిరంగిపురం ఉప జిల్లా, కొండవీడు గ్రామం, కొత్తపాలెం గ్రామ పంచాయితీ, డి. నెం. 369 వద్ద 935 చ.గ.ల విస్తీర్ణం, ప్లాట్ నెం. 4 గల ఖాళీ స్థలం యావత్తు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 5, దక్షిణం:35' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 1బి, ఉత్తరం: ఎల్లమ్నేడి విజయలక్ష్మి ఆస్తి.

రిజర్వు ధర: రూ. 10,73,000/- | బయానా (ఇఎండి) : రూ. 1,07,300/-

* పైన తెలిపిన మినహా బ్యాంక్‌కు తెలిసినంతవరకు ఆస్తుల రుణభారములు లేవు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన ఇ-వేలంకు అనుసంధానం చేస్తూ రెఫర్ చేయడమైనది లేదా అధీకృత అధికారి, ఏఆర్ఎం బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నెం. 040-27725283, 27725285 వారిని ఏదేనా పని దినమున కార్యాలయ పని వేళలో సంప్రదించవచ్చును.

గమనిక: ఎ) రిజర్వుధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను లేదా కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ ఖాతా నెం. 209272434 (ఇంటర్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్‌గా చెల్లింపు విధానాన్ని సెలెక్ట్ చేయవలెను) IFSC Code: CNRB0002752 ఖాతాకు జమ అయ్యేలా RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయవలెను. బి) అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తులను తేది: 16.01.2023న ఉ. 11.00 గం.లు మరియు సా. 4.00 గం.ల మధ్యన తనిఖీ చేసుకోవచ్చును. సి) పైన తెలిపిన విధంగా రిజర్వు ధర ప్రకారం వేలం ప్రారంభమవుతుంది. బిడ్డర్లు లాట్ నెం. 1 ఆస్తి కొరకు రూ. 1,00,000/- గుణకాలలో మరియు లాట్ నెం. 2 ఆస్తి కొరకు రూ. 10,000/- లు వంతున తమ ఆఫర్‌లను పెంచుకోవచ్చును. "ఆన్‌లైన్" వేలం ముగిసిన మీదట అత్యధిక బిడ్డు (రిజర్వుధర కంటే ఎక్కువగా) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌చే నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరుపేరున అమ్మకం నిర్ధారించబడుతుంది. డి) వేలం ప్రదేశం కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్, (గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ భవనం, ఎంసిహెచ్ నెం. 10-3-163 & 10-3-163/ఎ, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026.

తేది:23.12.2022, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్